
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

ఆదివారం 27 అక్టోబర్ 2024



## రవాణా శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

**ఆర్టీసీ కాంప్లెక్స్ సమస్యలు మంత్రికి వివరించిన ఎమ్మెల్యే**



**సత్తుపల్లి అక్టోబర్26 ప్రజా జ్యోతి.**

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ లో గల 60 కమర్షియల్ షాపులు టెండర్ డిసెంబర్ తో ముగియటంతో అన్ని షాపుల యజమానులు కొత్త టెండర్లను పిలిస్తే మాకు వ్యాపార అభివృద్ధికి కుంటుపడుతుందని, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకు వెళ్ళినారు. అవసరం అయితే ప్రభుత్వానికి మేము ఏమైనా చెల్లించాలంటే మేము సిద్ధంగా ఉన్నామని ఆమెకు తెలిపారు.ఆమె శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను వివరించారు. విషయం తెలుసుకున్న మంత్రి సానుకూలంగా స్పందించి వ్యాపారస్తులకు ఇబ్బంది లేకుండా త్వరలో నిర్ణయం తీసుకుందాము అని తెలిపారు.

## కష్టాలు కన్నీళ్లు ఉన్నంతవరకు ఎర్రజెండా పార్టీ ఉంటుంది.

- బిజెపి రాష్ట్రాలలో మతోన్మాదం పెచ్చుమెరుతోంది.
- సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి మహాప్రస్తావన చేసిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం.
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు.
- అత్యహాసంగా ప్రారంభమైన సిపిఎం మండల మహాసభ.
- నూతన మండల కార్యదర్శిగా తోటకూర రాజు ఏకగ్రీవంగా ఎన్నిక




**పాలేరు అక్టోబర్ 26 ప్రజా జ్యోతి**

దేశంలో, రాష్ట్రంలో ప్రజలు, కష్టాలు కన్నీళ్ల పాలు అవుతున్నంతకాలం వారి తరఫున పోరాటటానికి, వారి కష్టాలను తీర్చడానికి, ప్రాణ త్యాగాలుకైన సిద్ధమయ్యేది ఒక ఎర్రజెండా పార్టీయేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. శనివారం మండలంలోని ముత్యాల గూడెం గ్రామంలో కట్ట పుల్లయ్య నగర్ లో మండల 10వ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజల తరఫున పోరాటాలను, చేసి వారి కష్టాలను తీర్చగలిగే ఏకైక పార్టీ ఎర్రజెండా పార్టీ మాత్రమేనని ఆయన అన్నారు. - మిగతా7లో

# పామాయిల్ సాగు తో రైతులను రాజుగా మార్చిన మంత్రి తుమ్మల

**తెలంగాణ లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ పై అధ్యయనం కోసం మలేషియా లో మూడు రోజుల పర్యటన**

**ఆయిల్ పామ్ సాగు సాంకేతిక పద్ధతులు .ప్రాసెసింగ్ ప్లాంట్స్ నిర్వహణ రిఫైనరీ ప్లాంట్స్ పరిశీలన**

**ఆయిల్ పామ్ సాగు తో రైతన్న ఇంట సిరులు పంట**

**యావత్ దేశానికే ఆయిల్ పామ్ హబ్ గా తెలంగాణ**

**వ్యవసాయ శాఖ మంత్రి గా భవిష్యత్ తరాలకు బాటలు వేస్తున్న తుమ్మల**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

తెలంగాణ లో ఆయిల్ పామ్ సాగు ఆద్యుడు గా తుమ్మల తనదైన చరిత్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. తెలంగాణ లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ కోసం ఆయిల్ పామ్ సాగు లో సాంకేతిక సాగు పద్ధతులు ప్రాసెసింగ్ ప్లాంట్స్ రిఫైనరీ ప్లాంట్స్ నిర్వహణ ఏర్పాటు పై అధ్యయనం కోసం మలేషియా లో మూడు రోజుల పాటు స్టడీ టూర్ చేసారు.వ్యవసాయ ఉద్యానవన శాఖల అధికారులు తో కలసి మలేషియా వ్యవసాయ శాఖ మంత్రి తో పాటు పలువురు ఆయిల్ పామ్ రంగంలో ఉన్న కంపెనీల ని కలిశారు.కౌలాలంపూర్ లో ప్లాంటేషన్ - మిగతా7లో

# మధిరలో రెండు కోర్టు కాంప్లెక్స్ లు, రికార్డ్ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి పి. శ్రీ సుధ






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : మధిర లో రూ. 24 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 2 కోర్టు కాంప్లెక్స్ లు, రూ. 39 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రికార్డ్స్ భవన నిర్మాణ పనులకు శనివారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, ఖమ్మం జిల్లా పరిపాలనా న్యాయమూర్తి పి. శ్రీ సుధ, హైకోర్టు న్యాయమూర్తులు భీమపాక నగేష్, కాజా శరత్, ఖమ్మం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్, సెషన్స్ న్యాయమూర్తి జి. రాజగోపాల్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా భవన ప్లాన్ ను న్యాయమూర్తులు పరిశీలించారు. పనులు ప్రారంభించి, అగ్రిమెంట్ తేదీలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని న్యాయమూర్తులు అన్నారు. అనంతరం రిక్రియేషన్ క్లబ్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన సీనియర్ సివిల్ కోర్ట్ ను న్యాయమూర్తులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మధిర సీనియర్ సివిల్ న్యాయమూర్తి మీరా ఖాసీం సాహెబ్, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. పుల్లారావు, న్యాయమూర్తులు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, మధిర మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ రాంబాబు, న్యాయవాదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# యస్.బి.ఐ.టి. లో ముగిసిన పది రోజుల కోడింగ్ శిక్షణా తరగతులు




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : కోడింగ్ పై పట్టు సాధించటం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత పది రోజులుగా కళాశాలలో నిర్వహిస్తున్న కోడింగ్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ విద్యార్థులు సబ్జెక్టుల పై అవగాహనతో పాటు కోడింగ్ పై కూడా నైపుణ్యతను కలిగిఉండాలని సూచించారు. ఇంజనీరింగ్ విద్యలో కోడింగ్ కీలకమని ప్రతి విద్యార్థి తమ డిపార్ట్మెంట్ తో నిమిత్తం లేకుండా కోడింగ్ పై పట్టు సాధించాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. పైథాన్ మరియు జావా వంటి ఆదరణ కలిగిన కోర్సులు నేర్చుకోవడం ద్వారా బహుళజాతి కంపెనీలలో ఎంపిక సులువుతరం అవుతుందని తెలిపారు. గత పది రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ కంపెనీల ఎంపిక విధానం, పూర్వపు పరీక్ష పత్రాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అటానమస్ హోదా దక్కటంతో తమ పై మరింత భాధ్యత పెరిగిందని, విద్యార్థులను అన్ని విధాల తీర్చి దిద్దే సదుద్దేశంతో అకడమిక్ షెడ్యుల్లో నిష్ణాతులైన కార్పోరేట్ అధ్యాపకులచే పది రోజులు కోడింగ్ స్కిల్స్ పై శిక్షణను ఇప్పించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణలో విద్యార్థులకు ఇన్ ఫోసిస్, హెచ్.సి.ఎల్., టి.సి.యస్. మరియు ఇతర సాఫ్ట్వేర్ యమ్.ఎన్.సి. కంపెనీలకు అనుగుణంగా తమ విద్యార్థులను తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందజేశారు. అనంతరం ట్రైనర్స్ రోహిత్, ఆనంద్ వీరన్ మరియు భరత్ లను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? యన్. శ్రీనివాసరావు, డా? కె. అమిత్ బింధాజ్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణపై అవగాహన కల్పన

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : స్థానిక సంస్థలలో వెనుకబాటుతనంపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం పట్ల అవగాహన కల్పిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి తెలిపారు. శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో జిల్లాలో ఉన్నటువంటి బి.సి., ఎం.బి.సి. కుల సంఘ నాయకులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో వెనుకబాటుతనం యొక్క స్వభావం, ప్రభావాన్ని సమకాలీన, క్షుణ్ణమైన, అనుభవపూర్వక విచారణను నిర్వహించడానికి ప్రత్యేక బి.సి. కమీషన్ ఏర్పాటు చేశారని తెలిపారు. బీసీ కమిషన్ చే నవంబర్ 5 న ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వర్గం అభిప్రాయాలు, సమస్యలను ఆరు సెట్లలో వెరిఫికేషన్ అఫిడవిట్ తో పాటుగా (రూ. 20/- నాన్-జ్యుడీషియల్ స్టాంపు పేపరుపై) తెలుగు లేదా ఆంగ్లం, ఏదైనా భాషలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమీషన్ కి అందజేయాలని తెలిపారు. ఈ అవగాహన సమావేశంలో బీసీ సంఘ నాయకులు మామిడి వేంకటేశ్వర్లు, వీరమల్ల ఊర్మిళ, మరళా లింగయ్య గౌడ్, పెళ్లూరి విజయ్ కుమార్, పెరుగు వెంకటరమణ యాదవ్, గద్దె వెంకటరామయ్య, ఆకుల గాంధీ, పల్లెపు సోమరాజు, షేక్ షకీనా, డా. కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ డంపింగ్ యార్డ్ ని సందర్శించడం జరిగినది



## BWG ( బల్క్ వెస్టర్ జనరేటర్ ప్లాంట్ )

## కొత్త బస్టాండ్ సమీపంలో మొక్కలు నాటే కార్యక్రమం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : కమిషనర్ డంపింగ్ యార్డ్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న మియావాకి ప్లాంటేషన్ను సందర్శించి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, కొన్ని పండ్ల మొక్కను కొన్ని పూల మొక్కలను పెట్టవలసిందిగా విశించడం జరిగింది. 15 రోజుల్లోగా ఈ ప్రదేశం మొత్తం మొక్కలతో నిండే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు, అదేవిధంగా డంపింగ్ యాడ్లో బయోమైనింగ్ ను జరుగుతున్న వి ధానాన్ని అడిగి తెలుసుకున్నారు త్వరత గతిన చెత్తను క్లీన్ చేయవలసిందిగా ఆదేశించారు. డంపింగ్ యార్డ్ లో మొక్కలు నాటడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. బయో మైనింగ్ సంబంధించి ప్రతిరోజు 400 టన్నుల చెత్తను ప్రాసెస్ చేస్తున్నట్టు తెలిపారు కానీ కమిషనర్ ప్రతిరోజు వెయ్యి టన్నుల చేతను ప్రాసెస్ చేసే విధంగా చర్యలు చేపట్టాలి అని ఆదేశించారు. డివిజన్లో నుంచి ప్రతిరోజు వచ్చేతడి చెత్త పొడి చెత్తకు సంబంధించి ప్రాసెస్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగినది.

బగ్ (బల్క్ వెస్టర్ జనరేటర్ ప్లాంట్ )...ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బల్క్ వేస్ట్ జనరేటర్స్ బి డబ్ల్యూ జి లను ఐడెంటిఫై చేసి వాటిని ఆన్ సైట్ కంపోస్ట్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు

కొత్త బస్టాండ్ సమీపంలో మొక్కలు నాటే కార్యక్రమం...కొత్త బస్టాండ్ లో క్రోనా కార్పస్ మొక్కలు తొలగించిన ప్రదేశంలో మళ్లీ కొత్తగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించడం జరిగినది ఈ మొక్కలు నాటే కార్యక్రమం ఈరోజు సాయంత్రంలోగా పూర్తిచేయాలని వేసిన ప్రతి మొక్క బ్రతికేలా వాటికి సరిపడా నీరు రక్షణ కల్పించి ఒక్క మొక్క కూడా చనిపోకుండా చూడాలని అన్నారు.

# ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయాన్ని సందర్శించిన ట్రైన్ కలెక్టర్లు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఈరోజు ఉదయం ట్రైన్ కలెక్టర్లు ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయాన్ని సందర్శించడం జరిగినది వచ్చినటువంటి ట్రైని కలెక్టర్లకి మున్సిపల్ కమిషనర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం ఇవ్వడం జరిగినది ఈ ప్రోగ్రాంలో ఖమ్మం యొక్క ప్రత్యేకత ఇక్కడ ఉన్న అధికారులు గురించి ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి గురించి వారికి వివరిస్తూ అభివృద్ధి పనుల కోసం తీసుకుంటున్నటువంటి చర్యలను అంతే కార్పొరేషన్ లో జరిగే పనితీరును గురించి ఇంజనీరింగ్ , శానిటేషన్, రెవెన్యూ , తదితర అంశాల గురించి వారికి వివరించడం జరిగినది.

# డిప్యూటీ సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు











జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**కలెక్టరేట్ బస్ స్టాప్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ఫీడింగ్ రూమ్, ఎస్.బి.ఐ. బ్యాంకు, భోజనశాలను ఆదివారం ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం**

**డిప్యూటీ సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కు ఆదివారం ఉదయం పలు ప్రారభోత్సవాలకు డిప్యూటీ సీఎం రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కలెక్టరేట్ లో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న బస్ స్టాప్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ఫీడింగ్ రూమ్, ఎస్.బి.ఐ. బ్యాంకు, భోజనశాలలను పరిశీలించారు. బస్ స్టాప్ పరిశీలన అనంతరం అక్కడ ఉన్న ప్రజలతో కలెక్టర్ ముచ్చటించారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన పని వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ కు వచ్చే వారి సౌకర్యార్థం కలక్టరేట్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయడం వలన నీడతో పాటు, ఆర్టీసి సేవలు సద్వినియోగం చేసుకొని ప్రశాంతంగా ప్రయాణం చేసి తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. వైరా మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన నాగేశ్వర్ రావు అనే రైతుతో ఏ పంట సాగు చేస్తున్నారు, దిగుబడి ఎంత వస్తుంది, మొదలగు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఆయిల్ పామ్ సాగు వల్ల లాభం చేకూరుతుందని, మొదటి 3 సంవత్సరాలు అంతర్ పంటల వల్ల ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. వరదల వల్ల దెబ్బతిన్న పంట పొలాలకు పరిహారం అందిస్తామని అన్నారు. విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసామని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని, తమతో పాటు తమ చుట్టూ వున్న ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చదివించేలా ప్రోత్సహించాలని తెలిపారు. బీ ఫార్మసీ విద్యార్థి ధీరజ్ తో మాట్లాడి చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుబ్లేడు గ్రామానికి చెందిన దివ్యాంగురాలు సైదమ్మ దరఖాస్తును కలెక్టర్ పరిశీలించారు. డీఎస్సీ పరీక్షలో ఎంపిక కాలేదని తనకు ఏదైనా పాఠశాలలో టీచర్ ఉద్యోగం ఇప్పించాలని కోరగా, జిల్లా కలెక్టర్ పరిశీలించి అందుబాటులో ఉన్న పాఠశాలలో వాలంటీర్ క్రింద ఎంపిక చేస్తామని, రాబోయే రోజులలో ప్రభుత్వం నిర్వహించే పరీక్షలకు సైతం సిద్ధం కావాలని సూచించారు. వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన వృద్ధుడు రాజయ్య ఇంటి కొనుగోలు చేసి డబ్బులు చెల్లించలేదని, బెదిరిస్తున్నారని తెలుపగా, వైరా మండల తహసిల్దార్ తో చరవాణిలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటి విలువ ఇవ్వలేని పక్షంలో ఇంటిని తిరిగి స్వాధీనం చేసుకొని ఇప్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు పర్యటిస్తారని, కలెక్టరేట్ బస్ స్టాప్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భోజనశాల, ఫీడింగ్ రూమ్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభిస్తారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణ సంఘాల సభ్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్డీవో సన్యాసయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్ఎస్ ఆధ్వర్యంలో బియ్యం,నిత్యవసర సరుకులు పంపిణీ..



తల్లాడ, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలంలోని కొడవటిమెట్ట రెడ్డిగూడెం గ్రామానికి చెందిన మోదుగు రాములు, తంబళ్ల రత్తమ్మకు బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం చేయూతనందించారు. సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ చేతుల మీదుగా బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే గ్రామ పెద్దలు బద్దం కోటిరెడ్డి తన దృష్టికి తీసుకురావడంతో ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల వారికి అవసరం అయ్యే మందులు, నిత్యవసర సరుకులు కూడా పంపిణీ చేస్తానని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో కొన్ని గ్రామాల్లో దుప్పట్లు పంపిణీ చేశామని, మిగతా గ్రామాలకు కూడా పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, గ్రామ నాయకులు, పెద్దలు బద్ధం కోటిరెడ్డి, ధర్మసోద్ దశరథ్ నాయక్, కాంపెల్లి వంశీ, బోనాసి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


## ఈ నాణేలు చెల్లుతాయ్ రోజు వారీ లావాదేవీలకు వాడొచ్చు..



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : రూ.10 నాణేలు చట్టబద్ధమైన వేనని ,వీటిని రోజూవారీ లావాదేవీలకు ఉపయోగించవచ్చని సెంట్రల్ బ్యాక్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక జనరల్ మేనేజర్ ధారాసింగ్ నాయక్ తెలిపారు. వీటి చలామణిని వ్యాపార లావాదేవీలకు ఉపయోగించాలనే ఆర్బీఐ ఉత్తర్వుల మేరకు విస్తృత అవగాహన కల్పించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కోఠిలోని బ్యాంక్ శాఖ వద్ద రూ.10 నాణేల చలామణిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధారాసింగ్ నాయక్ మాట్లాడుతూ తమ ఖాతాదారులకు ఈ నాణేలు వినియోగించాలని సూచి స్తున్నామని,ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లోనూ ఇవి చెల్లుబాట వుతున్నాయని,ప్రజల్లో రూ.10 నాణేలపై ఉన్న అపోహలను తొలిగించే ఒదుకే ఈ మేళాను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎలాంటి అనుమానా లకు తావు లేకుండా ఈ నాణేలను లావాదేవీలకు చలామణి చేయవచ్చ ని,రూ.10 నోటు కంటే నాణేం ఎక్కువ కాలం మన్నికతో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఖాతాదారులకు ఈ నాణేలను అందజేశారు.

# సెల్ఫ్ యాక్సిడెంట్ తో యువకుడు మృతి.





సత్తుపల్లి అక్టోబర్26 ప్రజా జ్యోతి. : సెల్ఫ్ యాక్సిడెంట్ తో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రేగళ్లపాడు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన సోయం నాగేశ్వరరావు, రాజేశ్వరి చిన్న కుమారుడు సోయం ఉదయ్ కిరణ్ (24) ఆ గ్రామానికి చెందిన ఒక ఒక తోటలో ట్రాక్టర్ తో దున్నుతుండగా ట్రాక్టర్ ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో స్తంభం విరిగి,కరెంటు వైర్లు ట్రాక్టర్ మీద పడి ఉదయ్ కిరణ్ విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

# బాలకృష్ణను అభినందించిన నున్నా నాగేశ్వరరావు..



తల్లాడ, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావును బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ కలిశారు. శనివారం తల్లాడకు వచ్చిన ఆయనను బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాను సంస్థ ద్వారా చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి ఆయనకు వివరించగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు తాతా భాస్కర్ రావు, రంగంబంజర మాజీ ఎంపిటిసి పగడాల లచ్చిరెడ్డి, మల్లవరం మాజీ సర్పంచ్ మేడి సీతారాములు, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరథ్ నాయక్ ఉన్నారు.

## ఇండోర్ ...అవుట్ డోర్ స్టేడియం పనులను పరిశీలించిన డాక్టర్ మట్టా.



సత్తుపల్లి అక్టోబర్26 ప్రజా జ్యోతి.: పట్టణంలోని శ్రీ బండి శోభనాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న ఇండోర్, అవుట్ డోర్ స్టేడియం పనులను కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేజీలో చదివే విద్యార్థులకు ఆటలపై మక్కువ పెరగాలని,ప్రాక్టీస్ కి ఉపయోగపడే విధంగా ఉండాలని, తలపెట్టిన పనులను ఆయన పరిశీలించి,పలు సూచనలు, సలహాలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి,గాదే చెన్నారావు, మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,కమల్ పాషా,రఫీ, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# మందకృష్ణ మాదిగలను మోసం చేస్తుండు.!!









## మాదిగ జేఏసీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి

పాలేరు అక్టోబర్ 26 ప్రజా జ్యోతి : జనాభా ప్రాతిపదికన మాదిగలకు రిజర్వేషన్ ఫలాలు దక్కాలని తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. కూసుమంచి మండల కేంద్రం ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్ లో శనివారం మాదిగ జేఏసీ ఉమ్మడి ఖమ్మం జిల్లా జేఏసీ అధ్యక్షుడు మట్టి గురుమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా మాదిగలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. 1994 నుంచి మొదలైన ఉద్యమం నాడు మాదిగల జనాభా ప్రకారం ఏడు శాతం రిజర్వేషన్ కోసం ఉద్యమం సాగించారన్నారు. కానీ నేడు మాదిగల జనాభా రెట్టింపు అయినట్టుగా తెలిపారు. ఈ రెట్టింపు పైన జనాభాకు సరిపడా రిజర్వేషన్ ఫలాలు అందాలని ఆయన జిల్లాల ప్రాతిపదికన రిజర్వేషన్ అమలు చేయాలని ముఖ్య ఉద్దేశంతో ఈ పోరాటం ప్రారంభించినట్లు తెలిపారు. మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా మాదిగ జేఏసీ పోరాడుతుందని పునరుద్ఘాటించారు. ఒక రిజర్వేషన్ల కోసమే మందకృష్ణ పోరాటం చేస్తే సుప్రీంకోర్టు వర్గీకరణ అనుకూలంగా తీర్పు ఇచ్చింది అన్నారు. ఆ తీర్పును ఇప్పుడు అమలు చేస్తే తెలంగాణలో మాదిగలు నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన గుర్తు చేశారు. నాడు ఉద్యమం ప్రారంభమైన రోజులో ఉన్న మాదిగల జనాభాకు నేటి మాదిగల జనాభా కు చాలా వ్యత్యాసం ఉందని, కావున ఇప్పుడు ఉన్న జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు చేస్తే నష్టం జరుగుతుందని గుర్తు చేశారు. ఇప్పటికైనా మందకృష్ణ మాదిగ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మార్పీఎస్ ని విలీనం చేసి సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి ప్రయాణించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ ను కాంగ్రెస్ లో విలీనం చేసి సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ప్రయాణం చేస్తేనే మాదిగలకు మాదిగ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. మాదిగ ఉద్యమకారులకు చెప్పులు కుట్టే వారికి డప్పు కొట్టే వారికి పింఛన్ సౌకర్యం అందుతుందని అన్నారు. ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు మందకృష్ణకు ఎప్పుడూ ద్వారాలు తెరిచి ఉంటాయని అన్నారు. మందకృష్ణ మాదిగ బిజెపితో జతకట్టి కాంగ్రెస్పై విమర్శలు చేయడం తగదన్నారు. వర్గీకరణ అంశం రాష్ట్రాల పరిధిలోకి వచ్చిన తర్వాత కేంద్రం చేసేది ఏమీ లేదని అన్నారు. మందకృష్ణ మాదిగ ప్రధాన ఉద్దేశం వర్గీకరణ అనేది బిజెపితో చేయించుకోవాలని ఉర్రూతలూగుతున్నాడని ఎద్దేవా చేశారు. అలాగే చేస్తే ఇంకా ఒక 30 సంవత్సరాలు ఉద్యమాన్ని తాను నడిపిస్తున్నట్టుగా మాదిగలను నమ్మబలికించొచ్చని కలలగంటున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా మందకృష్ణ మాదిగ మాదిగలకు న్యాయం చేసే విధంగా కార్యచరణ ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గం కమిటీని మండల కమిటీని ఎన్నుకున్నారు. పాలేరు నియోజకవర్గం జేఏసీ అధ్యక్షులు జిలా .విజయకుమార్, కూసుమంచి మండల జేఏసీ అధ్యక్షుడిగా కస్తాల నాగార్జునను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కొడారి ధీరన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా జెఏసి అధ్యక్షుడు మట్టే గురుమూర్తి, జై శ్రీ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు నక్క మహేష్, ఓయూ జేఏసీ నాయకులు దేవరకొండ నరేష్, కోదాడ కౌన్సిలర్ శ్రావణ్, రాష్ట్ర జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండమీద గోవిందరావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాట్ల సత్యనారాయణ, మాతంగి అనిల్, యువకులు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు పొంగిలేటి జన్మదిన వేడుకలు.

## రక్తదాన శిబిరంతో పాటు మహా అన్నదాన కార్యక్రమం.

## నాయకులు ఇమ్మడి,మల్లెల.

కారేపల్లి, అక్టోబర్ 26, ప్రజా జ్యోతి: తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి జనహృదయనేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు గ్రామాల్లో కన్నుల పండుగగా జరపాలని కాంగ్రెస్ కార్యకర్తలకు,అభిమానులకు జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,మల్లెల నాగేశ్వరావులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ అభిమాన నాయకులు జనహృదయనేత పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందుగా బస్టాండ్ కేంద్రంలో



పొంగులేటికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయడం జరుగుతుందని, అనంతరం బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని సైతం చేపట్టామని అన్నారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఊటవాగు ఆదివాసీ ప్రజల ఆపద్బాంధవుడు ఎస్ఐ రామారావు.





**రామారావు చొరవతో అంగన్వాడీ బడి ఏర్పాటు.**

**వృత్తితోపాటు పేదలకు సహాయం చేయడంలో ముందంజలో ఎస్సై.**

**స్వచ్ఛంద సేవకుడు కొంగర రామచంద్రరావు సహకారముతో అంగనివాడి కేంద్ర రూము నిర్మాణం.**


కారేపల్లి,అక్టోబరు 26, ప్రజా జ్యోతి: తను నేర్చుకున్న చదువు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి తోడ్పడితే,తన చుట్టూ ఉన్న సమాజం,సాంఘిక పరిస్థితులు సామాజిక బాధ్యత పై మరింత ప్రభావాన్ని చూపాలంటారు.ఇలా వృత్తితోపాటు ప్రవృత్తిని కూడా సమపాల్లలో రాణిస్తున్న వ్యక్తులు కొందరైతే!ఆ కొందరిలో ఒకరు ఎస్ఐ పుష్పాల రామారావు.ఆదివాసి కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆదివాసి గూడానికి ఆపద్బాంధవుడుగా మారారు.వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లాలోని సింగరేణి, కామేపల్లి మండలాల సరిహద్దులోగల ఎర్రబోడు గ్రామానికి మూడు కిలోమీటర్ల దూరములో అడవిలో ఎటువంటి రవాణా సౌకర్యం లేకుండా కేవలం కాలి బాటలోచేరుకునే ఆదివాసి గిరిజన గూడెం ఊటవాగు.ఇక్కడ 26 పూరి గుడిసెలతో 100 మంది వలస గుత్తి కోయలు గత 17 యేండ్ల గా నివాసముంటున్నారు.ఈ గూడెంలో ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రం కూడా లేకపోవడంతో బడి ఈడు ఉన్న పిల్లలు దాదాపు 15 నుండి 20మంది పశువుల,మేకలు కాయడానికి వెళ్తున్నారు.గతములో ఒక సంస్థ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ఒక పూరిపాకలో నడువగా అది గాలి వానకు కొట్టుకు పోవడముతో రెండేండ్ల క్రీతం మూతబడింది. మద్దులపల్లి అంగన్వాడీ కేంద్రం నుండి గతములో అప్పుడప్పుడు అంగన్వాడీ సరుకులు పంపేవారు.ఇక్కడ మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలనీ తద్వారా పౌష్టికహారము,రక్తహీనత లోపము లేకుండా ఆదివాసులకు చేయాలనీ భావించినా భవనము అందుబాటులో లేకపోవడముతో సమగ్ర శిశు అభివృద్ధి సంస్థ వారు కేంద్రం ఏర్పాటు చేయలేదు.గతములో కారేపల్లి ఎస్ ఐగా పనిచేసిన ప్రస్తుతము ఖమ్మం రూరల్ ఎస్ఐ గా పనిచేస్తున్న పుష్పాల రామారావు ఈ ఏడాది ఈ గూడెనికి వచ్చిన సమయంలో గ్రామ ఆదివాసి యువకులు అంగన్వాడీ కేంద్రం పూరిపాక గాలి దుమారానికి కొట్టుకుపోయిందని,కేంద్రం మూత పడ్డదని తెలపడముతో స్పందించి రేకులతో కూడిన ఒక రూమ్ ఐతే బాగుంటుందని భావించి ఖమ్మంకు చెందిన స్వచ్ఛంద సేవకులు రిటైర్డ్ విద్యుత్ శాఖ ఉద్యోగి కొంగర రామచంద్రరావు దృష్టికి తీసుకువెళ్లి వారి కుమారుడు ఎన్ఆర్ఐ వెంకటరామారావు సహకారముతో దాదాపు లక్ష ఇరవై వేల రూపాయల వ్యయమతో రేకులతో కూడిన రెండు రూమ్ లు నిర్మించి బోధన సామాగ్రి ఇతర వస్తువులను కూడా ఏర్పాటు చేసి ఐసిడి ఎస్ కామేపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ, ఎన్ .దయామని ఇతర జిల్లా ఐసిడిఎస్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారముతో అంగన్వాడీ కేంద్రం, టీచర్ ని ఏర్పాటు చేయించడముతో ఆదివాసి గర్భిణీ స్త్రీ లకు,చిన్న పిల్లలకు పౌష్టికహారము అందించి వారికి ప్రాథమిక విద్య అందేవిధముగా ఏర్పాటు చేసినారు.ప్రస్తుతం ఈ కేంద్రం లో 15 నుండి 20 మంది పిల్లలు విద్యానభ్యసించేందుకు,పదుల సంఖ్యలో గర్భిణీ ఆదివాసీ మహిళలకు పౌష్టికహారము అందే అవకాశం కలిగింది.ఇటీవలనే ఈ కేంద్రం ప్రారంభమైనది.గాలి దుమరానికి కొట్టుకుపోయిన పూరిపాక బడి స్థానములో రూమ్ లు నిర్మించి,అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయించేందుకు చొరవచూపి,వలస ఆదివాసి గిరిజన బిడ్డలు బడిబాట పట్టేలా కృషి చేస్తున్న ఖమ్మం రూరల్ ఎస్ఐ.పి.రామారావుకు,రూమ్ నిర్మాణానికి నిధులు,ఇతర విద్య సామాగ్రి అందించిన స్వచ్ఛంద సేవకులు కొంగర రామచంద్ర రావుకు,ఐసిడిఎస్ అధికారులకు ఊటవాగు ఆదివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# మిస్ట్ కళాశాలలో వికసిత్ భారత్ సెమినార్




సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 26:(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో "విక్షిత్ భారత్", అభివృద్ధి చెందుతున్న భారతదేశం అంశంపై ఇంజనీరింగ్, ఎం.బీ.ఏ విద్యార్థులకు లైఫ్ టీచర్ వ్యక్తిగత వికాస నిపుణులు ఆచార్య అజిత్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి నాయకత్వం వైపు యువత దృష్టి సారించాలని అన్నారు. 2047 వ సంవత్సరానికి భారతదేశ అన్ని రంగాల్లో అగ్రగమిక నిలవాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయానికి యువత ఊతం ఇవ్వాలని కోరారు. నేటి యువత మొబైల్ మొబైల్ ఫోన్ కు అంకితమై చదువుల్లో వెనకబడుతున్నారని ఈ వ్యసనానికి బానిస కాకుండా నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ విద్యను క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆశ భావం వ్యక్తం చేశారు. మేధాశక్తికి పుట్టినిల్లు భారతదేశమని మనదేశంలో పుట్టిన స్వామి వివేకానంద, అబ్దుల్ కలాం లాంటి ఎందరో మహానుభావులు ప్రపంచం గుర్తుతెరిగిన మేధావులుగా ఎదిగారని గుర్తు చేశారు. ఈ దేశం ఎదగాలన్న కృత్రిమ మేధాశక్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించి దీక్షిత్ భారత్ లో భాగమై 2047 వ సంవత్సరానికి భారతదేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిక నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ, ఇంజనీరింగ్ డీన్ జాకీర్ హుస్సేన్, ఐ.క్యు ఏ.సి కోఆర్డినేటర్ డా"ఎం.వి రామచంద్రరావు, సి.ఎస్.సి విభాగ అధిపతి పి.మారేశ్వర రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**సీఎం సహా నీది చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్,**

**మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్.**

**బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు 60% పైనే మంజూరు చేశారు.**

**నిరుపేదలకు అత్యధికంగా లబ్ధి చేకూర్చే సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ పర్సంటేజ్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా పెంచి అందించాలి**

**రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి చెక్కుల మంజూరు కార్యక్రమాన్ని ప్రభుత్వం కొనసాగించాలి.**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : శనివారం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సిఫార్సుతో మంజూరైన 19,16,500/- లక్షల రూపాయలు విలువచేసే 56 చెక్కులను వివిధ లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ గత పదేళ్ల కెసిఆర్ పాలనలో నిరుపేదల కోసం వందలాది లక్షల రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా అత్యధిక శాతం సీఎం సహాయం ఇది చెక్కుల రూపం ద్వారా అందించడం జరిగింది. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు, విలువైన వైద్య సేవలు పొందిన అభాగ్యులకు సీఎం సహాయ నిధి అందరిని ద్రాక్షగా నిలిచిందని, కెసిఆర్ పాలనలో సీఎం సాయి నిధి ద్వారా ప్రతి ఒక్కరిని వంద శాతం ఆదుకునే ప్రయత్నం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రేవంత్ రెడ్డి పాలనలో కూడా బిఆర్ఎస్ పాలనలో కొనసాగించిన విధంగానే సీఎం సహాయ నిధి సహాయ సహకారాలు అవసరమైన పేదలకు అందించే ప్రయత్నం జరగాలని ప్రభుత్వాన్ని కోరారు. లక్షకు పైన ఖర్చయిన కేవలం 30 వేల రూపాయల లోపే సీఎం సహాయ నిధి ద్వారా సహ కారం అందితే ఆ పేదల కుటుం బాలకి ఎంతవరకు లబ్ది జరుగు తుందో ఆలోచించాలని సూచి ంచారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సీఎం సహా నిధికి అర్జీ పెట్టుకోవాలనుకున్న ప్రతి పేదవాడికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సహకారం అందుతుందని తెలిపారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సీఎం సహాయ నిధి సహకారం కోసం వస్తున్న ప్రతి ఒక్కరికి బాసటగా నిలుస్తూ మేలును కల్పించేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ కి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభినందనలు తెలిపారు. నిరుపేదలకు సీఎం సహాయ నిధి చెక్కులను అందించే కృషిగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యాలయానికి తెచ్చే ప్రతి పేద వాడి అప్లికేషన్ కు మేలు జరిగే విధంగా తాతా మధుసూదన్ కృషిని మరింత కొనసాగించాలని తెలిపారు.ఖమ్మం జిల్లాలో కేవలం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కార్యాలయంలో మాత్రమే నిరుపేదలకు అవసరమైన సిఎం సహాయ నిధి చెక్కులను అందజేసేందుకు నిరంతర ప్రక్రియను కొనసాగిస్తూ ఉండడం హర్షనీయమని, ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ కి, సిబ్బందికి మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ తన ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సిఫార్సుతో మంజూరైన 56 చెక్కుల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ నాయకులు పోట్ల శ్రీను, దేరంగుల బ్రహ్మం, ముత్యాల వెంకటప్పారావు, పోగుల శ్రీను, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, పాలేరు నియోజకవర్గ నాయకులు ఇంటూరి శేఖర్, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, సద్దాం షేక్ మరియు ఇతర ఖమ్మం, సత్తుపల్లి,మధిర నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిపి వర్కర్ల వేతనాలు వెంటనే విడుదల చేయాలి.



కారేపల్లి, అక్టోబర్ 26, ప్రజా జ్యోతి: జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు వెంటనే విడుదల చేయాలని జిపీ వర్కర్ల సంఘం జిల్లా నాయకుడు షేక్ హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సింగరేణి మండల పరిధిలోని బజ్జతండా గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట వేతనాలు విడుదల చేయాలని కోరుతూ శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్న జీపీ కార్మికుల కుటుంబాలు జీతాలు లేక పండగలు జరుపుకునే పరిస్థితి లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.దసరా పోయింది, దీపావళి పండుగ కన్నా వేతనాలు చెల్లించి మా కుటుంబాలలో వెలుగులు నింపాలని కోరారు.వేతనాల విడుదలలో జరిగిన తప్పిదాన్ని సవరించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. గ్రామాలను శుభ్రం చేస్తూ అంటురోగాలు ప్రబలకుండా జిపి కార్మికులము కృషి చేస్తున్నామన్నారు.అన్ని జిల్లాల్లో కార్మికుల వేతనాలు విడుదల అయ్యాయని,ఖమ్మం జిల్లాలో అధికారుల తప్పిదాలతో వేతనాలు విడుదల కాలేదన్నారు.51వ జీఓను సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుడి కుటుంబానికి రూ.10లక్షలు,సహజమైన మరణం అయితే రూ.5లక్షల ఎక్స్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.మృతి చెందిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,అంతిమ యాత్రకు రూ.20వేలు ఇవ్వాలన్నారు.ఆ సంఘం నాయకులు అజ్మీర సుక్య, మాలోత్ పాప్యా, బానోత్ మోహన్, గుగులోత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం మండల కార్యదర్శిగా రామలింగేశ్వరరావు..



తల్లాడ, అక్టోబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్):సిపిఎం పార్టీ తల్లాడ మండల కార్యదర్శిగా అయినాల రామలింగేశ్వర రావును ఎన్నుకొన్నారు. ఆయనతోపాటు 15 మందితో మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ మహాసభల సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను కార్మికులను యువతను ఈ ప్రభుత్వాల యొక్క ఆర్థిక విధానాల వల్ల వారి యొక్క ఆర్థిక స్థితిగతులు మొత్తం కూడా దెబ్బతినే పరిస్థితిలో ఏర్పడినవి ప్రజల యొక్క ఆర్థిక స్థితిగతులు మెరుగుపడే విధంగా ప్రస్తుతం ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచన విధానం లేదు అని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న యువత నిరుద్యోగం వల్ల యువత మత్తు పానీయాలకు డ్రగ్స్ కు బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి పరిస్థితులను సరిదిద్దవలసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనికిరాని హామీలు ఇచ్చి ప్రభుత్వ ప్రజలను వారి జీవితాలలో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభలో జిల్లా కార్యవర్గ సభ్యులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు, మాచర్ల భారతి, జిల్లా నాయకులు తాత భాస్కరరావు బుక్య వీరభద్రం సేలం సత్యనారాయణ రెడ్డి, షేక్ మస్తాన్, సత్తెనపల్లి నరేష్, పులి కృష్ణయ్య, కళ్యాణ కృష్ణయ్య, ఆధురి జీవరత్నం నల్లమోతు మోహన్ రావు పులి వెంకట నరసయ్య, ముచ్చంతల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరిలో వ్యాధికారిక నమూనాలను స్వీకరించిన శాస్త్రవేత్తలు








పాలేరు అక్టోబర్ 26 ప్రజా జ్యోతి: అంతర్జాతీయ వరి పరిశోధన స్థానం, హైదరాబాద్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ఎమర్జింగ్ డిసీజెస్ అనే ప్రాజెక్టులో భాగంగా శనివారం పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి మండల పరిధిలోని గ్రామాలైన పాలేరు ,నాయకన్ గూడెం గ్రామాలలోని వరి పొలాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ వ్యవసాయ పరిశోధన స్థానం కంపాసాగర్ నందు పనిచేస్తున్న డాక్టర్ శ్రీధర్ మరియు పరిశోధకులుగా పని చేస్తున్న బాలరాజు, శుభం ప్రజాపతి , వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఫణిశ్రీ ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ వ్యాధికారక నిరోధకతతో సంబంధం ఉన్న జన్యును గుర్తించడం,జన్యువుల మధ్య వైవిధ్యాన్ని అంచనా వేయడం పురుగుమందుల వినియోగాన్ని తగ్గించే లక్ష్యంతో బ్రీడింగ్ రకాల కోసం సంభావ్య దాత వనరులను గుర్తించి వరిలో బ్రౌన్ స్పాట్, పాము పొడ తెగులు , మాని పండు తెగుళ్ల నమూనాలను సేకరించడం జరిగింది.తద్వారా వ్యాధి నిరోధక శక్తి గల వంగడాలను రానున్న రోజుల్లో రూపొందించడం జరుగుతుందనీ డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మానస రైతులు తదితరుల పాల్గొన్నారు.

# అభివృద్దే పరమార్ధంగా పని చేస్తా.

## మేనిఫెస్టో విడుదల చేసిన గౌసుద్దీన్.



కారేపల్లి, అక్టోబర్ 26, ప్రజా జ్యోతి : నేను మీ సేవకున్ని రాబోయే సర్పంచ్ ఎన్నికలలో ఆదరించండి... అడబిడ్డల పెళ్ళికి కానుక ఇస్తా... పండుగలకు చీరలు పంచుతానంటూ ఆకర్షణీయమైన మేనిఫెస్టోను సింగరేణి మండల కేంద్రమైన సింగరేణి మండల కేంద్రమైన సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లికి చెందిన మైనార్టీ సెల్ జిల్లా నాయకులు గౌసుద్దీన్ విడుదల చేశారు. నిరంతరం సేవా కార్యక్రమాలతో ప్రజలలో ఉంటే గౌసుద్దీన్ గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకోని ముందస్తుగానే సర్పంచ్ గా గెలిస్తే తాను చేయబోయే కార్యక్రమాలను కరపత్రం రూపంలో మేనిఫెస్టోను తయారు చేసి పంపిణి చేస్తున్నాడు. సింగరేణి గ్రామాన్ని ఆదర్శపంచాయతీగా తీర్చిదిద్దుతానని, సేవే పరమార్ధంగా నిరంతరం ప్రజలలో ఒకడిగా ఉంటానంటూ వాగ్దానం చేస్తూ ప్రభుత్వం నిధులతో పాటు తన సొంతంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తానని మేనిఫెస్టో లో పేర్కొన్నాడు. ప్రతి ఇంటికి మినరల్ వాటర్, సైడ్ డ్రైనేజీలు, ప్రతి గల్లికి సీసీరోడ్లు, స్మశాన వాటికల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపాడు. సొంత నిధులతో ఆడపిల్ల పెళ్లి కానుక రూ.10,116, బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, దివ్యాంగులకు 10 కిలోల సన్న బియ్యం, గుడిలోని పూజార్లు, మసీద్ మొజన్,మొలిసాబ్‌లకు ఏడాదికి రూ.10వేలు, గ్రామంలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ.10వేలు అందిస్తానంటూ తన మేనిఫెస్టోలో పేర్కొన్నాడు.తనను ఆశీర్వదించండి. పదితరాలు గుర్తుండేలా అభివృద్ధి చేసి చూపుతానంటూ మేనిఫెస్టోలో తాను చేయబోయే పనులను పేర్కొన్నాడు. గౌసుద్దీన్ మేనిఫెస్టో అందరిని ఆకర్షిస్తుంది. సింగరేణి గ్రామపంచాయతీ కులగణన అనంతరం బీసీ అవుతుందనే ధీమాతో గౌసుద్దీన్ తన ప్రచారం పర్వాన్ని కొనసాగిస్తున్నాడు.

# తాసిల్దార్ దురుసు ప్రవర్తనకు జర్నలిస్ట్ లు నిరసన.



## ఆర్డీవో హామీతో నిరసన విరమించిన జర్నలిస్టులు.

సత్తుపల్లి అక్టోబర్26 ప్రజా జ్యోతి.: వేంసూరు మండలం లో గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు జరుగుతుండగా, నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తవ్వుతున్నారని వివరణ అడిగేందుకు తాసిల్దార్ ఎం ఏ రాజును కొందరు జర్నలిస్టులు అడిగేందుకు వెళ్ళగా, సమాధానం చెప్పకుండా ఎవరు రమ్మన్నారు, అంటూ బయటికి పంపించేయండి కింది సిబ్బందికి జారీ చేయడంతో, పోలీసులను పిలవండి అరెస్టు చేయాలని కఠినంగా వ్యవహరించడంతో ,పలు జర్నలిస్టులు అక్కడే నిరసనకు దిగారు. తాసిల్దార్ కార్యాలయ ఎదురుగా టెంటు వేసుకొని నిరాహార దీక్ష చేపట్టినారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులను అవమానపరచటం, బాధాకరమని, పలు జర్నలిస్టు సంఘాలు నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఆర్డీవో రాజేందర్ గౌడ్ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సోమవారం పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు . అనంతరం జర్నలిస్టులు అందరూ కలిసి తాసిల్దార్ పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో బివి రామారావు, గురవయ్య, బర్రె రామకృష్ణ ,లింగగిరి రామకృష్ణ, మీరా, కోట అశోక్ రాజా,అరుణ్,ఐ. శ్రీనివాసరావు,కెంపు రాజు, సతీష్,బేతి ఆనంద్, రామకృష్ణ, గద్దల సుబ్బారావు, రమణ, కిరణ్ నల్లంటి రాంబాబు,గుంట్రు సూర్య,మోహన్ రావు,రఫి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ సాగు తో రైతులను రాజు గా మార్చిన మంత్రి తుమ్మల

-మొదటిపేజీ తరువాయి

కమోడిటీస్ ఇండస్ట్రీ మంత్రి జోహరి ఘనీ తో సమావేశం అయ్యారు.మ్యాట్రేడ్ చైర్మన్ రీజల్ మెరికాన్ తో సమావేశం అయ్యారు.పహంగ్ రాష్ట్రం జెరంటూట్ లో ఆయిల్ పామ్ సీడ్ గార్డెన్ ఆర్ అండ్ డీ సెంటర్ పరిశీలించారు. పుత్రజయ లో మలేషియా వ్యవసాయ శాఖ మంత్రి తో సమావేశం అయ్యారు. సేలాంగర్ లో ఆయిల్ పామ్ హార్వెస్టింగ్ ఇక్విప్ మెంట్ ఫీల్డ్ డెమో పరిశీలన చేసారు.

నాడు పూజ్యులు ఎన్టీఆర్ చేతుల మీదుగా నాటిన పామాయిల్ మొక్కఉమ్మడి ఖమ్మం జిల్లాలో పామాయిల్ సాగు ప్రస్థానం లో తొలి మొక్క పూజ్యులు ఎన్టీఆర్ నాటారు.నాడు మంత్రిగా ఉన్న తుమ్మల పామాయిల్ సాగు విస్తరణ లో గత నలభై ఏళ్లు గా ఎంతో కృషి చేస్తున్నారు.పదవులు శాశ్వతం కాదు చేసిన మంచి పనులే చరిత్రలో నిలుస్తాయి.మంత్రి తుమ్మల రాజకీయాల్లో పదవులు శాశ్వతం కాదు చేసిన మంచి పనులే చరిత్రలో నిలుస్తాయని మంత్రి తుమ్మల సంకల్పం.నలభై ఏళ్ల రాజకీయ జీవితం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ప్రతి పల్లెకు రహదారి ఏర్పాటు తో ప్రగతి బాట పట్టించారు.తుమ్మల రెండు అంశాలు అజెండాగా తీసుకున్నారు. రహదారులు,వ్యవసాయం ఏ గ్రామానికైనా విద్యా,వైద్యం,మార్కెటింగ్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాలంటే రహదారులు కీలకం అని నమ్మారు.రహదారి ఉంటేనే పల్లెలు ప్రగతి బాట పడతాయని సంకల్పం తో ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ప్రతి పల్లెకు రహదారి డబుల్ రోడ్లు జాతీయ రహదారుల తో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రగతి బాటలో దూసుకు పోతుందంటే తుమ్మల లాంగ్ విజన్ కారణం రైతు బిడ్డగా రైతుగా మట్టినే నమ్ముకున్న రైతులు సాంప్రదాయ వ్యవసాయం లో చితికి పోయి ఆత్మహత్య లతో రైతన్న ఇంట విషాద శోకాలు విని చలించి పోయిన తుమ్మల తానొక్కడే కాదు తోటి రైతులు లాభాలు వచ్చే పంటలు సాగు చేయాలనే సంకల్పం తో ఆయిల్ పామ్ సాగు విస్తరణ కు నలభై ఏళ్లుగా రైతాంగం తలరాత మార్చే యజ్ఞం చేస్తున్నారు. తుమ్మల.ఆ యజ్ఞ ఫలాలు యావత్ తెలంగాణ లో లక్షలాది మంది రైతులు కుటుంబాల్లో సిరులు కురిపించే లా ఆయిల్ పామ్ సాగు విస్తరణ లో వ్యవసాయ శాఖ మంత్రి గా తుమ్మల తనదైన ముద్ర వేస్తున్నారు.రాజకీయాల్లో భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు తో పూజ్యులు ఎన్టీఆర్ ఇచ్చిన రాజకీయ అవకాశం తో చంద్రబాబు, కేసీఆర్,రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రి గా కేవలం పదవీ కాంక్ష కాకుండా తనకున్న అధికారం తో లక్షల మంది రైతుల తలరాత మార్చాలనే తుమ్మల పట్టుదల సాకారం అవుతున్న వేళ యావత్ దేశానికే కే తెలంగాణ ఆయిల్ పామ్ హబ్ గా మారే రోజులు సమీపంలోనే ఉన్నాయి.పదవులు శాశ్వతం కాదు చేసిన మంచి పనులే చరిత్రలో నిలుస్తాయని చెప్పడానికి ఆయిల్ పామ్ సాగు విస్తరణ లో మంత్రి తుమ్మల ప్రస్థానం ఓ చరిత్ర .రైతాంగం పక్షాన తుమ్మల కి శుభాకాంక్షలు తెలిపారు.

# కష్టాలు కన్నీళ్లు ఉన్నంతవరకు ఎర్రజెండా పార్టీ ఉంటుంది.







-మొదటిపేజీ తరువాయి

దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ప్రజలపై మతోన్మాద దాడులు జరుగుతున్నాయని ముఖ్యంగా బిజెపి పాలిత ప్రాంతాలలో ఇవి ఎక్కువగా జరుగుతున్నాయని మహిళలకు రక్షణ లేకుండా పోతుందని మణిపూర్ జరిగిన ఘటనలే ఇందుకు నిదర్శనమని ఆయన గుర్తు చేశారు. మహిళలను బట్టలు ఊడదీసి ఊరేగించిన నీచ చరిత్ర బిజెపి పార్టీకే దక్కుతుందని, ఎద్దేవా చేశారు. దేశంలో బిజెపి అధికారులకు వచ్చినాక రైతుల ప్రయోజనాల కోసం స్వామినాథన్ కమిషన్ ను

అమలు చేస్తామని చెప్పి, దేశ బడ్జెట్లో వ్యవసాయానికి 25 శాతం కోత పెట్టి రైతులను మోసం చేసిందని, రైతుల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నామని చెప్పుకునే మోడీ ప్రభుత్వం సిగ్గుపడాలని ఆయన విమర్శించారు. చట్టసభల్లో కమ్యూనిస్టు పార్టీలు ఉన్నంతకాలం ప్రజా వ్యతిరేక నిర్ణయాలను తీసుకునేందుకు పాలక ప్రభుత్వాలు వెనకడుగు వేసేవని, ప్రస్తుతం చట్టసభల్లో ప్రాతినిధ్యం కమ్యూనిస్టు పార్టీలు తక్కువగా ఉండటం వలన బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని పక్కనపెట్టి మనువాద సిద్ధాంతాన్ని తీసుకురావాలని ప్రయత్నాలు చేస్తుందని, ఇది దేశానికే ప్రమాదకరమని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజులలో ఆరు గ్యారెంటీ లను

అమలు చేసి తీరుతామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 10 నెలల కాలం అయిన కూడా రెండు గ్యారెంటీలను అమలుచేసి మి మిగిలిన గ్యారెంటీల గురించి మాట్లాడటం లేదని ఆయన విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని గుర్తు చేశారు. జిల్లా సస్యశ్యామలం కోసం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని మహాప్రస్థానం పేరుతోపాదయాత్ర చేసి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం కోసం దుమ్ముగూడెం ప్రాజెక్ట్ నిర్మించి గోదావరి జలాలను మండలంలోని పాలేరు జలాశయంలో కలిపితే జిల్లా సాగు, తాగు నీటి అవసరాలు తీరి జిల్లా సస్యశ్యామలంగా ఉంటుందని ఆనాడు సిపిఎం జిల్లా కార్యదర్శిగా ఉన్న తమ్మినేని వీరభద్రం 2600 కిలోమీటర్ల పాదయాత్ర చేసి చేశారని గుర్తు చేశారు. ఆరోజు అధికారంలో ఉన్న పాలకులు పాదయాత్ర చేసిన, మోకాలు యాత్ర చేసిన నీళ్లు రావని ఎద్దేవ్ చేసిన నాయకులే. నేడు పేర్లు మార్చి ప్రాజెక్టులు నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రకటించుకోవటం మనం చూస్తూనే ఉన్నాం. ఎవరు ఎన్ని ఎన్ని మాట్లాడిన సిపిఎం పార్టీ మాత్రం ప్రజా ప్రయోజనాల కోసమే పనిచేస్తుందని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధపడుతుందని ఆయన అన్నారు.

### నూతన మండల కార్యదర్శిగా తోటకూరి రాజు ఏకగ్రీవ ఎన్నిక.

ముత్యాల గూడెం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ పదవ మండల మహాసభలో నూతన కార్యదర్శి నూతన మండల కార్యదర్శిగా తోటకూరి రాజశేఖర్ (రాజు)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల కమిటీ సభ్యులుగా 23 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

శీలం గురుమూర్తి, ఎర్రబెయిన భారతి, అధ్యక్ష వర్గంగా జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్, మండల ఇంచార్జీ బుగ్గ వీటి సరళ, మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి ,జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, గురువర్తి నాగేశ్వరరావు, సుదర్శన్ రెడ్డి ,బసీరుద్దీన్, నంద ప్రసాద్, టీ లింగయ్య, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు